మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఏప్రిల్, 2025 సంపుటి 14 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




ASBL
LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
₹2.4 Cr
ONWARDS
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

ఏప్రిల్, 2025 సంపుటి 14 , సంచిక 11

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc









మోడీ శ్రీలంక పర్యటనలో... పలు ఒప్పందాలు 4వ పేజీలో...



ప్రధాని మోడీ బ్యాంకాక్ పర్యాటన జయప్రదం 4వ పేజీలో...



తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ ఆధ్వర్యంలో 15వ పేజీలో...



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తానా నాయకుల ఆహ్వానం 14వ పేజీలో...



రామ్ చరణ్ ఇమేజ్‌ను పెంచేలా 'పెద్ది' 17వ పేజీలో...




బాటా ఆధ్వర్యంలో అంగ రంగ వైభవం గా ఉగాది సంబరాలు 15వ పేజీలో...

# మోదీ బ్యాంకాక్, లంక పర్యటన జయప్రదం... పలు ఒప్పందాలు

భారత ప్రధాని నరేంద్ర మోదీ బ్యాంకాక్, శ్రీలంక పర్యటన విజయవంతమైంది. ఈ సందర్భంగా ఇరు దేశాలతో పలు విషయాలపై చర్చలు జరిగాయి. ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛా యుత, సమ్మిళిత, న్యాయబద్ధమైన విధానాలకు కట్టుబడి ఉంటామని భారత్, థాయ్‌లాండ్ ప్రకటించాయి. విస్తరణ వాదం కాదు, అభివృద్ధే తమ విధానమని స్పష్టం చేశాయి. రెండు దేశాల మధ్య సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నాయి. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, థాయ్‌లాండ్ ప్రధాని పెటోంగ్‌టర్న్ షినవత్ర బ్యాంకాక్‌లో సంయుక్త మీడియా సమావేశంలో ఈ విషయాలు వెల్లడించారు. అంతకుముందు, రెండు దేశాల ప్రతినిధుల స్థాయి మధ్య వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారంపై విస్తృత స్థాయి చర్చలు జరిగాయి. భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు, థాయ్‌లాండ్ మధ్య పర్యాటకం, సాంస్కృతిక, విద్యా రంగాలతో పాటు పరస్పర వాణిజ్యం, పెట్టుబడుల్లో సహకారానికి గల అవకాశాలపై షినవత్రతో చర్చించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, చేనేత, హస్తకళల్లో సహకారంపై ఒప్పందాలు కుదిరాయన్నారు. ఇండో-పసిఫిక్, యాక్ట్ ఈస్ట్ విధానంలో థాయ్‌లాండ్‌కు భారత్ ప్రత్యేక స్థానం కల్పిస్తుందని తెలిపారు. భద్రతా విభాగాల మధ్య వ్యూహాత్మక సమావేశాలపైనా చర్చ జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా, మాజీ ప్రధాని థక్సిన్ షినవత్రాతోనూ మోదీ సమావే శమయ్యారు. తన పర్యటనను పురస్కరించుకుని 18వ శతాబ్దినాటి రామాయణ కుడ్య చిత్రాల ఆధారంగా ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేసినందుకు థాయ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని షినవత్ర తనకు బహూకరించిన త్రి పీఠకను బుద్ధుని భారత్ తరఫున వినమ్రుడనై స్వీకరించినట్లు తెలిపారు. బౌద్ధమత నియమాలతో కూడిన వినయ పీఠకం, సుత్త పీఠకం, అభిదమ్మ పీఠకాలని త్రిపీఠకాలని పేరు. మార్చి 28వ తేదీన భూకంపంతో సంభవించిన ప్రాణనష్టంపై భారత ప్రజల తరఫున నివాళు లర్పించినట్లు ప్రధాని మోదీ చెప్పారు. బిమ్‌స్టెక్ 6వ శిఖరాగ్రానికి హాజరయ్యేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్యాంకాక్ చేరుకున్న ప్రధాని మోదీకి ఉపప్రధాని సురియా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన థాయ్ రామాయణం, సిక్కులు ప్రదర్శించిన భాంగ్రా నృత్యం అలరించింది. అనంతరం ప్రధాని మోదీ బిమ్‌స్టెక్‌లోని బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు యూనుస్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలి, మయన్మార్ సైనిక పాలకుడు మిన్ ఔంగ్ తదితరులతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.



## శ్రీలంక పర్యటనలో...

థాయిలాండ్ పర్యటన అనంతరం శ్రీలంక పర్యటనకు వెళ్లిన ప్రధాని మోదీ. ఇరుదేశాల మధ్య స్నేహం, సరస్పర సహకారం గురించి శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనుర కుమార దిసానాయకేతో చర్చించారు. రెండు దేశాల మత్స్యకారుల సమస్యలు, పరిష్కారం, ఖైదీలుగా ఉన్న మత్స్యకారుల విడుదల చేయాలని వారి పడవలను అప్పగించాలని ఇరు దేశాల మధ్య ఒప్పందంపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు గుజరాత్ లోని ఆరావళి పర్వతాల్లో లభించిన పురాతన సాంప్రదాయ వస్తువులను శ్రీలంకకు పంపిస్తున్నట్లు ప్రధానిమోదీ ప్రకటించారు. భద్రత విషయంలో ఇరుదేశాలు పరస్పరం ఆధారపడి ఉన్నాయని ఈ సందర్భంగా మోదీ అభిప్రాయపడ్డారు. "దిస్సనాయకె అధ్యక్షునిగా ఎన్నికయ్యాక తొలి విదేశీ పర్యటనకు భారత్‌నే ఆయన ఎన్నుకున్నారు. ఆయన హయాంలో లంకను సందర్శించిన తొలి విదేశాధినేతను నేనే. ద్వైపాక్షిక బంధానికి ఇరు దేశాలూ ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది నిదర్శనం" అన్నారు. లంక జైళ్లలో మగ్గుతున్న భారత మత్స్యకారులను విడిచి పెట్టాల్సిందిగా మోదీ కోరారు. ఈ విషయంలో ఇరు దేశాలూ మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలన్నారు. "ఆర్థిక సాయంలో భాగంగా లంకకు ఇచ్చిన రుణాలను పునర్ వ్యవస్థీకరిస్తున్నాం. వాటిపై వడ్డీరేటును మరింత తగ్గిస్తున్నాం. లంకకు ఇచ్చిన 10 కోట్ల డాలర్ల మేరకు రుణాలను గ్రాంట్లుగా మార్చాం. శ్రీలంక ప్రజలకు భారత్ అన్నివిధాలా అండగా నిలుస్తుంది" అని పునరుద్ఘాటించారు. లంక తూర్పు ప్రాంతాల ఆర్థికాభివృద్ధి నిమిత్తం 240 కోట్ల శ్రీలంక రూపాయల సాయాన్ని ప్రకటించారు. చర్చలు అత్యంత ఫలప్రదంగా సాగినట్టు దిస్సనాయకె తెలిపారు. భారత వ్యతిరేక కార్యకలాపాలకు లంక భూభాగాన్ని వాడుకునేందుకు ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. శ్రీలంకలోని కీలక నౌకాశ్రయాలు, భూభాగాలను నిఘా తదితర కార్యకలాపాలకు వాడుకునేలా చైనా పథక రచన చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గుజరాత్‌లో ఆరావళి ప్రాంతాల్లో 1960లో దొరికిన బుద్ధుని పవిత్ర అవశేషాలను లోతైన పరిశోధనల నిమిత్తం లంకకు పంపుతున్నట్టు మోదీ ఈ సందర్భంగా ప్రకటించారు.

## బ్యాంకాక్ సదస్సులో మోదీ

భారత యూపీఐ చెల్లింపుల వ్యవస్థను బిమ్స్‌టెక్ సభ్యదేశాల చెల్లింపుల వ్యవస్థలతో అనుసంధానిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. తద్వారా వ్యాపారం, వాణిజ్యంతో పాటు పర్యాటక రంగానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా 'బిమ్స్‌టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్' ఏర్పాటును ప్రతిపాదించారు. ఈ మేరకు 21 సూత్రాల కార్యాచరణ ప్రణాళికను ఆయన తెరపైకి తెచ్చారు. శుక్రవారం థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో బహుళ రంగాల సాంకేతిక, ఆర్థిక సహకార కార్యక్రమం(బిమ్స్‌టెక్) సదస్సులో మోదీ ప్రసంగించారు. ప్రపంచ శాంతి, సౌభాగ్యానికి కూటమి ముఖ్యమైన వేదిక అన్నారు. "భాగస్వామ్య దేశాల మధ్య సహకారం, అనుబంధం బలపడాలి. ఇందుకు 21 సూత్రాల ప్రణాళికను అమలు చేద్దాం. అందులో భాగంగా బిమ్స్‌టెక్ ఫర్ ఆర్గనైజ్డ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇనిషియేటివ్ (బోధి) ఏర్పాటు చేద్దామని, దీనికింద ఏటా సభ్యదేశాలకు చెందిన 300 మంది యువతకు భారత్‌లో శిక్షణ ఇస్తామన్నారు. సామర్థ్య నిర్మాణంలో ప్రపంచ దేశాలకు ఆదర్శ నమూనాగా నిలిచే సత్తా మన కూటమికి ఉంది. ఒకరి అనుభవాల నుంచి మరొకరు నేర్చుకుంటూ ఎదుగుదాం. డిజిటల్ ప్రజా సదుపాయాల (డీపీఐ) విషయంలో అనుభవాలు పంచుకుందామని చెప్పారు. ఐటీ రంగ శక్తిసామర్థ్యాల సాయంతో బిమ్స్‌టెక్‌ను సాంకేతికంగా బలోపేతం చేసుకుందాం. బిమ్స్‌టెక్ చాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా ఏటా వ్యాపార సదస్సులు నిర్వహిద్దాం. స్థానిక కరెన్సీల్లోనే వ్యాపారాలు చేద్దాం" అని పిలుపునిచ్చారు. సదస్సులో థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, నేపాల్, మయన్మార్, శ్రీలంక, భూటాన్ దేశాల అధినేతలు పాల్గొన్నారు. మారిటైమ్ ట్రాన్స్‌పోర్టు అగ్రిమెంట్‌పై సంతకాలు చేశారు. బంగాళాఖాతంలో శాంతి, సౌభాగ్యం, భద్రత, సుస్థిరతే లక్ష్యంగా 'బ్యాంకాక్ విజన్ 2030'ను ఆమోదించారు.

ఇటీవలి భూకంపంలో మయన్మార్, థాయ్‌లాండ్ ల్లో వేలాది మంది మరణించడం పట్ల మోదీ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. "విపత్తుల నిర్వహణ విషయంలో అంతా కలిసి పనిచేయాల్సిన అవసరముంది. ఇందుకు భారత్‌లో బిమ్స్‌టెక్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, సస్టెయినబుల్ మారిటైమ్ ట్రాన్స్‌పోర్టు సెంటర్ నెలకొల్పుదామని ప్రధాని అన్నారు.




sumadhuragroup.com
SUMADHURA®
FOUNDATION OF HAPPINESS
COME HOME TO MORE THAN JUST MEMORIES.
Whether it's the pride of owning a home in India, the joy of gifting family a sense of belonging, or the opportunity of investing in a booming economy, for every NRI a property in India is more than just great RoI...it's an emotion, a heritage, a heartbeat that never fades.
MULTIPLY YOUR WEALTH.
EXTEND YOUR LEGACY.
CELEBRATE YOUR ROOTS.
COME, INVEST IN INDIA.
INCEPT FROM INDIA.
12th & 13th APRIL
19th & 20th APRIL
26th & 27th APRIL
3rd & 4th MAY
Santa Clara
The Domain Hotel, Sunnyvale
Seattle
Hilton, Bellevue
New Jersey
Hotel APA, Woodbridge Edison
Austin
Hilton, Austin
Chandru Muralitharan : +91 78999 16114 | Arjun Tiwari : +91 97398 48906
+91 79011 70005
12M+ Sq.Ft.
OF DEVELOPED SPACE
12000+
HAPPY FAMILIES
30+ Years
OF BUILDING HAPPINESS
50+
PROJECTS

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 April : 2025 Issue:11

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44



## మోదీకి అత్యున్నత పురస్కారం



ప్రధాని మోదీ శ్రీలంక అత్యున్నత పౌర పురస్కారం మిత్ర విభూషణను అందుకున్నారు. అధ్యక్షుడు దిస్సనాయకె ఆయనకు స్వయంగా అవార్డును ప్రదానం చేశారు. ద్వైపాక్షిక బంధాన్ని పటిష్టపరచడంలో మోదీ కృషికి గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. దీన్ని 140 కోట్ల పై చిలుకు భారతీయులకు లభించిన గౌరవంగా ప్రధాని అభివర్ణించారు. అంతకుముందు రెండు రోజుల థాయ్‌లాండ్ పర్యటన ముగించుకున్న మోదీ బ్యాంకాక్ నుంచి కొలంబో చేరుకున్నారు. నగరంలోని చారిత్రక ఇండిపెండెన్స్ స్క్వేర్ వద్ద ఆయనకు అత్యంత ఘనస్వాగతం లభించింది. అధ్యక్షుడు దిస్సనాయకె స్వయంగా ఆయనకు స్వాగతం పలికారు. ఒక విదేశీ నేతలకు ఈ స్థాయి స్వాగతం లభించడం శ్రీలంక చరిత్రలో ఇదే తొలిసారి.

శ్రీలంక తమిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు, వారికి న్యాయం జరిగేలా చూసేందుకు భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. శ్రీలంక పర్యటన సందర్భంగా స్థానిక తమిళ నేతలతో సమావేశమయ్యాక ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "లంక తమిళుల ఆకాంక్షలను గౌరవించండి. హక్కులు, ప్రయోజనాల పరిరక్షణ నిమిత్తం రాజ్యాంగంలో పేర్కొన్న హామీలన్నింటినీ నెరవేర్చండి. ప్రావిన్షియల్ కౌన్సిళ్లకు తక్షణం ఎన్నికలు జరిపించండి" అని సూచించారు. అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. లంక తమిళుల ఆకాంక్షలను దిస్సనాయకె సర్కారు నెరవేరుస్తుందని ఆశాభావం వెలిబుచ్చారు. భారత మూలాలున్న తమిళులకు 10 వేల ఇళ్ల నిర్మాణం త్వరలో పూర్తవుతుందని తెలిపారు. రాజ్యాంగంలో పేర్కొన్న మేరకు తమకు కూడా అధికారంలో భాగస్వామ్యం కావాలని తమిళులు చిరకాలంగా కోరుతున్నారు.

## నేపాల్‌తో సంబంధాలకు ప్రాధాన్యం



నేపాల్ ప్రధాని కె.పి.శర్మ ఓలీతో మోదీ సమావేశమయ్యారు. ద్వైపాక్షిక బంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్ణయానికొచ్చారు. ఓలీతో ఫలవంతమైన చర్చ జరిగిందని మోదీ వెల్లడించారు. నేపాల్‌తో సంబంధాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు చెప్పారు. మయన్మార్ సైనిక ప్రభుత్వాధినేత జనరల్ మిన్ ఆంగ్ లైంగ్‌తో మోదీ భేటీ అయ్యారు. భూకంపం నుంచి కోలుకోవడానికి సాయమందిస్తామని చెప్పారు. మయన్మార్‌లో సంఘర్షణలకు తెరపడాలంటే ప్రజాస్వామిక విధానంలో సజావుగా ఎన్నికలు జరగాలని స్పష్టం చేశారు. థాయ్‌లాండ్ రాజు మహా వాజిరాలాంగ్‌కాన్ దంపతులతో మోదీ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ద్వైపాక్షిక బంధాన్ని పటిష్టం చేసుకోవడంపై చర్చించారు. సారనాథ్ బౌద్ధ స్థూపం నమూనాను థాయ్‌లాండ్ రాజుకు మోదీ అందజేశారు. ప్రధాని మోదీ బ్యాంకాక్‌లో వాట్ ఫో బౌద్ధ ఆలయాన్ని దర్శించుకున్నారు. 46 మీటర్ల పొడవైన బుద్ధుడి విగ్రహం వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట థాయ్‌లాండ్ ప్రధానమంత్రి షినవత్ర సైతం ఉన్నారు. అశోక స్తంభం నమూనాను మోదీ వాట్ ఫో ఆలయానికి బహూకరించారు. భారత్, థాయ్‌లాండ్ మధ్య ప్రాచీన కాలం నుంచి సంబంధాలు ఉన్నాయని మోదీ గుర్తుచేశారు.







# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో

హైదరాబాద్‌లో మెట్రో సేవలను మరింతగా విస్తరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి ఇటీవల సమీక్ష నిర్వహించారు. సీఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 కి.మీ.), ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్బీ నగర్-హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24269 కోట్ల అంచనాలతో డీపీఆర్ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలెప్మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీరాలన్పేట వరకు పొడిగించాలని చెప్పారు. అందుకు అవసరమయ్యే అంచనాలతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సూచించారు. హెచ్ఎండీఏతో పాటు ఎఫ్ఎస్డీఏ ను (ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని చెప్పారు.

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూ ఘాట్ వద్ద నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను ముఖ్యమంత్రి గారు పరిశీలించారు. మీర్ ఆలం ట్యాంక్‌పైన బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని చెప్పారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్‌ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. మీర్ ఆలం ట్యాంక్‌పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలి. సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు






అధిక ప్రాధాన్యత ఉండే విధంగా డిజైన్లను ఎంచుకోవాలి. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌లో వివిధ చోట్ల ఐలాండ్లు ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలి. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే' ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలి. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌తో కూడిన డిజైన్లు ఉండాలి. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటులో ఉండాలి. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలి. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలి.

మీర్ ఆలం ట్యాంక్‌లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు రూపొందించాలి. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించి ఆ మేరకు అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలన్నారు. సింగపూర్‌లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ ప్యారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా మీర్ ఆలం చెరువులోని మూడు ఐలాండ్స్‌ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతోపాటు అడ్వెంచర్ పార్క్, థీమ్ పార్క్, అంపీథియేటర్ ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలని సూచించారు. పీపీపీ విధానంలో ఐలాండ్స్ అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. మీర్ ఆలం వంతెన అభివృద్ధి పనులతోపాటు ఐలాండ్స్ జోన్ ఆనుకుని ఉన్న జూపార్క్‌ను అనుసంధానం చేయాలని సూచించారు. ఐలాండ్స్ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని జూ పార్క్‌ను కూడా అప్‌గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. . మీర్ ఆలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలి. ఇక్కడి అభివృద్ధి ప్రణాళికలను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్‌గ్రేడ్ చేయాలి. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్‌గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలి. అభివృద్ధి ప్రతిపాదనలన్నీ పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా ఉండాలి%% అని ముఖ్యమంత్రి సూచించారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి , శ్రీనివాస రాజు , మున్సిపల్ శాఖ, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో దేశం ముందడుగు... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

భారత అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వం అవసరమని, ఆయన నాయకత్వంలోనే 2047నాటికి భారత్ నెం.1 ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచ వ్యాప్తంగా వివిధరంగాల్లో భారతీయులు ముందుంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భారతీయులను యూదు సమాజంతో పోలుస్తూ, ప్రపంచంలో అత్యంత సంపన్నులుగా, ప్రభావవంతమైన వ్యక్తులుగా ఉన్నారన్నారు. ఢిల్లీలో రిపబ్లిక్ ప్లీనరీ సమ్మిట్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాంతాల్లో భారతీయులు సంపన్నులుగా ఉన్నారని, ఇది వారి ప్రతిభను ప్రతిబింబిస్తుందని సీఎం అన్నారు. అమెరికాలో భారతీయుల సగటు ఆదాయం మిగిలిన వర్గాలకంటే రెట్టింపని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన భారతీయుల్లో 33శాతం తెలుగు కమ్యూనిటీకి చెందినవారు ఉన్నారన్నారు. భారతదేశ వృద్ధికి ముఖ్యంగా మూడు రంగాలపై దృష్టి పెట్టినట్లు ముఖ్యమంత్రి వివరించారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ద్వారా ఐటీనుంచి ఏఐకి మారడం... గ్రీన్ హైడ్రోజన్‌లో అభివృద్ధి సాధించడం... మానవ వనరులని బలోపేతం చేయడంపై



తాము దృష్టి పెట్టామన్నారు. ఈ రంగాలపై దృష్టి సారించడం వల్ల భారతీయులు ప్రపంచంలోనే అత్యుత్తమ శ్రామికశక్తిగా, ఆవిష్కర్తలుగా మారతారన్నారు. భారతదేశ జనాభాలో 65శాతం మంది 35 ఏళ్లలోపు ఉన్నందున, భారతదేశానికి జనాభా ప్రయోజనం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. చైనా, జపాన్ జనాభా తగ్గడం భారతదేశానికి కలిసొచ్చే అంశమని.. దానిని దేశాభివృద్ధికి తెలివిగా వినియోగించుకోవాలని చెప్పారు. ఇద్దరు పిల్లలకంటే తక్కువ ఉన్న అభ్యర్థులు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హులని చేసే విధానంపై కేంద్రం ఆలోచన చేయాలని సూచించారు. గత కొన్నేళ్లుగా ఒడిదుడుకులను ఎదుర్కొన్న ఏపీ రాజధాని అమరావతిని పునరుజ్జీవింపజేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రపంచంలోనే ప్రత్యేకమైన సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్‌ను ఉపయోగించి 29,000మంది రైతుల దగ్గర నుంచి 35,000 ఎకరాల భూమిని రాజధాని కోసం సేకరించారని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరాల్లో ఒకటిగా అమరావతిని తీర్చిదిద్దుతామని, దానిని మళ్లీ గాడిలోకి తీసుకువస్తామని చెప్పారు.

2024 ఎన్నికల్లో టీడీపీకి 93శాతం స్ట్రైక్‌రేట్, 57శాతం ఓట్ షేరును సాధించిందని ముఖ్యమంత్రి అన్నారు. తన నాయకత్వానికి ప్రజలు బలమైన మద్దతును ఇచ్చారన్నారు. తాను ఎలాంటి నేరం చేయకుండా అరెస్టు చేస్తే, ప్రజలంతా ఆ సమయంలో తనకు అండగా నిలిచారని గుర్తు చేశారు. గవర్నెన్స్ అంటే కేవలం హార్డ్‌వర్క్ మాత్రమే కాకుండా తెలివిగా ఉండాలని, 1,000 సేవలను మీ సేవ - వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్నామని అన్నారు.

## ఛార్లెట్‌లో ఘనంగా టిడిపి ఎమ్మెల్యేల మీట్ అంట్ గ్రీట్




ఛార్లెట్‌లో ఎన్నారై టీడిపి నాయకులు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యేలు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ తో ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం విజయవంతమైం ది. ఈ కార్యక్రమంలోనే పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను కూడా నిర్వహించారు. వర్కింగ్ డే అయినప్పటికీ దాదాపు రెండు వందల మంది ఛార్లెట్ ఎన్నారైలు పాల్గొన్నారు. చార్లెట్‌లోని వెడ్డింగ్టన్ రోడ్డులో ఉన్న బావార్చి ఇండియన్ గ్రిల్ రెస్టారెంట్ లో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని అప్పటి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్టీరామారావు స్థాపించారని, సినిమానటుడి పార్టీ అన్నవారే చివరకు ఈ పార్టీలో చేరి అధికారాన్ని అందుకున్నారని చెప్పారు. ఈరోజు అమెరికాలో ఇన్ని లక్షలమంది తెలుగువాళ్ళు ఐటీ రంగంలో ముందున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కారణమని చెప్పారు. ఆయన విజనరీ ఏ రాజకీయవేత్తకి లేదని ఆయన తన ప్రసంగంలో




ప్రశంసించారు. ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిపథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, ఆయనకు ఎన్నారైలు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎన్నికల సమయంలో పార్టీని గెలిపించేందుకు ముందుకువచ్చినట్లే రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతిబాటలో పయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికోసం పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావాలని కోరారు. మరో ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కూడా ఎన్నారైలు రాష్ట్ర ప్రగతికోసం ముందుకురావాలని కోరారు. చంద్రబాబు చేస్తున్న పనులకు, పథకాలను మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ ఎన్నారై టీడీపీ స్థానిక నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, రమేష్ ముకుళ్ళ, సతీష్ నాగభైరవ, రాజేష్ వెలమల మరియు ఇతర ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు సమన్వయపరచారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడిపితోపాటు, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చివరన ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.

## త్వరలో రాజధాని అమరావతి నిర్మాణ పనులు




రాజధాని అమరావతి నిర్మాణపనులకు కాంట్రాక్ట్ సంస్థలను ఎంపిక చేస్తున్నామని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఇటీవల ఆయన మాట్లాడుతూ అమరావతి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 2014 - 19 మధ్య ఖరారు చేసిన డిజైన్‌లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. న్యాయపరమైన సమస్యలు రాకుండా ముందుకెళ్ళేందుకు ఏడున్నర నెలలు సమయం పట్టిందన్నారు. అందుకే రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని తెలిపారు. రైతులకు ఇచ్చే భూమి కాకుండా అమరావతిలో 4 వేల ఎకరాల భూమి ప్రభుత్వానికి మిగులుతుంది. రాజధానిలో మౌలిక వసతుల కల్పన పూర్తయితే భూముల ధరలు పెరుగుతాయి. భూములు అమ్మి మాత్రమే రాజధాని నిర్మాణం చేస్తామన్నారు.


INVEST WHERE THE FUTURE'S HEADED IN
HYDERABAD
WITH
RADHEY
GROUP
BUILT ON TRUST
A Home for New Dreams,
THE SKYE IS EXPANDING...
Towers B & C launched.
New Towers. New Hopes. New You.
A World of 100+ Amenities
From Gruhapravesam to Grand Celebrations!
4 & 5 BHK Villas
Starting at
₹5.6 CR*
28 Acres
292 Villas
220-800 Sq.Yds
3778 to 6500 Sft
LIMITED SIGNATURE
PRIVATE BACKYARD VILLAS AVAILABLE
RADHEY skye
2, 3 & 3.5 BHK Homes
Starting at ₹98 Lakhs
Velimela, Kollur
9100 52 52 52
Rera: P01100006237 *T&C APPLY
RAAGA
4&5 BHK
Private Backyard Villas
Velimela, Kollur
9100 76 76 76
Rera: P01100004172 *T&C APPLY

# ఘనంగా ముగిసిన ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ మహాసభలు...

## ఉర్రూతలూగించిన తమన్ సంగీత విభావరి, నృత్యాలు, ప్రసంగాలు...




పెన్సిల్వేనియాలోని ఫిలడెల్ఫియా ఎక్స్ పో సెంటర్‌లో మొదటిసారిగా భారీ ఎత్తున నిర్వహించిన ఎఎఎ మహాసభల వేడుకలు అంగరంగవైభవంగా జరిగింది. ఎంతోమంది సెలబ్రిటీలు, రాజకీయనాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో మొదటిరోజు వేడుక వైభవంగా జరిగింది. మార్చి 28వ తేదీ సాయంత్రం బాంక్వెట్ వేడుకలతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ముందుగా వచ్చిన అతిధులకు ఘనమైన స్వాగతసత్కారాన్ని నిర్వాహకులు అయిదించారు. ముఖుందుగా పూజారుల మంత్రాల నడుమ జ్యోతి ప్రజ్వలనతో బాంక్వెట్ డిన్నర్ మొదటి రోజు కార్యక్రమాన్ని శుభకరంగా ప్రారంభించారు. కన్వెన్షన్ కన్వీనర్ సత్య విజ్జు, రవి చిక్కాల స్వాగతోపన్యాసం గావించారు. బాంక్వెట్ డిన్నర్ నైట్ కి సుప్రీమ్, ఎలైట్, ప్రీమియం అంటూ 3 రకాల సీటింగ్ ఏర్పాట్లు చేసి అందరి ప్రశంసలను నిర్వాహకులు అందుకున్నారు. వ్యాఖ్యాతగా ఉన్న లోహిత్ కుమార్, లక్కీశర్మ తమదైన వ్యాఖ్యానాలతో సభను ఆకట్టుకున్నారు. తరువాత మిర్చి భార్గవి యాంకరింగ్ చేస్తూ అందరినీ అలరించారు.

కార్యక్రమాల్లో భాగంగా హీరోయిన్‌లను, హీరోలను వేదికపైకి పిలుస్తూ వారిచేత బహుమతులను అందింపజేశారు. కన్వెన్షన్ ను పురస్కరించుకుని ఎఎఎ నిర్వహించిన పోటీల్లో విజేతలకు ఈ కన్వెన్షన్ లో బహమతులను అందించారు. తరుణ్, సుశాంత్, ఆది సాయికుమార్, సందీప్‌కిషన్ తదితరులు వేదికపైకి వచ్చారు. హీరోయిన్‌లు రుహానీశర్మ, కుషిత, ఆనంది వేడుకల్లో మెరిశారు. కార్యక్రమాల్లో భాగంగా



ఎఎఎ ఫౌండర్ హరి మోతుపల్లిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఎఎ మొదటిసారి ఇంతపెద్దఎత్తున కన్వెన్షన్ జరిపిందంటే అందుకు కారణం అందరి సహకారంతోనే అన్నారు.



సినీ నటులు తరుణ్ నటించిన సినిమాల పాటలతో చేసిన ట్రిబ్యూట్ డాన్స్ ఆకట్టుకుంది. ఆముదాలవలస, మార్కాపురం టీడీపీ శాసనసభ్యులు కూన రవికుమార్, కందుల నారాయణ రెడ్డి మరియు వైజాగ్ సౌత్ జనసేన శాసనసభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ లను వేదికపైకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ప్రముఖ దర్శకుడు సందీప్ వంగాను స్టేజిమీదకు పిలిచినప్పుడు హాలంతా చప్పట్లతో దద్దరిల్లిపోయింది. ఆయనను ఎంతోమంది అభిమానులు పలకరించి ఉత్సాహంగా ఆయనతో ఫోటోలను దిగారు. అలాగే ఇతర దర్శకులు శ్రీనువైట్ల, వీరభద్రం తదితరులు కూడా స్టేజిమీదకు వచ్చారు.

వచ్చిన అతిధులకోసం తొలుత స్నాక్స్ లాంటి వంటకాలను అందించారు. డిన్నర్‌లో మాత్రం షడ్రసోపేతమైన ఆంధ్ర వంటకాలను, ఇతర ంచభక్ష్యపరమాన్నాలను వడ్డించారు. చివరన నిరవల్ బ్యాండ్ లైవ్ మ్యూజిక్ తో మొదటిరోజు కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.

కన్వెన్షన్ రెండో రోజు కూడా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఉదయం శాస్త్రోక్తంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు. తిరుమల నుంచి వచ్చిన అర్చకులు శ్రీనివాస కళ్యాణంను శాస్త్రోక్తంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఎఎఎ నాయకులు, వచ్చిన అతిధులు పలువురు పాల్గొని స్వామివారి ఆశీర్వాదములను అందుకున్నారు. మహిళలు చక్కని ఇండియన్ ట్రెడిషనల్ వస్త్రధారణలో ప్రదర్శించిన ఫ్యాషన్ షో ( అందరినీ ఆకట్టుకుంది. కొన్ని సినిమా పాటల నృత్యాల అనంతరం మార్కాపురం, ఆముదాలవలస ఎమ్మెల్యేలు కందుల నారాయణ రెడ్డి మరియు కూన రవికుమార్ లు ప్రసంగించారు. తెలుగు సినీ ప్రపంచానికి చెందిన నటీనటులు వేదికపై ముగ్గుల పోటీలు, షార్ట్ ఫిల్మ్స్ పోటీల విజేతలను ప్రకటించారు.

ఈ సందర్భంగా టాలీవుడ్ హీరోస్ సుశాంత్, విరాజ్ అశ్విన్ వచ్చినవారిని ఉద్దేశించి క్లుప్తంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను సగౌరవంగా సన్మానించారు. అలాగే కన్వెన్షన్ కమిటీల లీడర్షిప్ ని సభికులకు పరిచయం చేసి వారి సేవలను కొనియాడారు. దక్షయజం పౌరాణిక కార్యక్రమం ఎంతో ఆకట్టుకుంది. సినీ ప్రముఖులు, రాజకీయ నాయకుల ప్రసంగాలు అలరించాయి. వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎఎఎ ఛాప్టర్‌ల నాయకులను కూడా ఈ మహాసభల వేదికపైకి ఆహ్వానించి సత్కరించారు. మాట్లాడిన పలువురు వక్తలు ఎఎఎ అసోసియేషన్ ఇంత భారీఎత్తున సమావేశాలను విజయవంతంగా నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

ఇక చివరిగా వరుస సినిమాలకు సూపర్ హిట్ మ్యూజిక్ అందించి మంచి ఫార్మ్ లో ఉన్న టాలీవుడ్ ఫేమస్ సంగీత దర్శకులు తమన్ సంగీత విభావరి జరిగింది. గ్రాండ్ ఎంట్రీ తో తమన్ వేదిక పైకి విచ్చేశారు. పవన్ కళ్యాణ్ సినిమా పాటతో మొదలు పెట్టి, మహేష్ బాబు, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ లు నటించిన మూవీస్ లోని పాటలతో హోరెత్తించారు. మధ్య మధ్యలో జై బాలయ్య అంటూ నందమూరి బాలక్రిష్ణ ఫాన్స్ స్లొగన్స్ చేయగా, చివరికి బాలయ్య నటించిన సినిమాలలోని పాటలు పాడి అందరినీ ఉత్సాహపరిచారు.



# ప్రపంచ శ్రేణి నగరంగా రూపు దిద్దుకుంటున్న FOURTH CITY 4.0




## FUTURE CITY - FOURTH CITY 4.0

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 50,000 ఎకరాల్లో **"ఫ్యూచర్ సిటీ"**ను అభివృద్ధి చేస్తున్నది. ఇది శ్రీశైలమ్ హైవే మరియు సాగర్ హైవే మధ్య ORR మరియు RRR మధ్య ఉన్న ప్రాంతంలో ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ యొక్క తొలి దశ 30,000 ఎకరాల్లో **"ఫోర్త్ సిటీ"**గా రూపుదిద్దుకుంటుంది. ఈ నగరంలో స్కిల్ యూనివర్సిటీ, డేటా సెంటర్లు, IT పార్కులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI సిటీ), వరల్డ్ ట్రేడ్ సెంటర్, గోల్ఫ్ క్లబ్స్, ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం, మెగా సాటిలైట్ టౌన్షిప్ (1,200 ఎకరాలు), ఫర్నిచర్ పార్క్, ఎడ్యుకేషనల్ హబ్‌లు మరియు ఫార్మా లైఫ్ సైన్సెస్ హబ్‌ను నిర్మించనున్నారు. ఇవన్నీ కాలుష్యం లేని, నెట్-జీరో సిటీ మోడల్‌లో అభివృద్ధి చేయబడతాయి. రెండవ దశ 20,000 ఎకరాల్లో లాజిస్టిక్స్ పార్క్, హెల్త్ సిటీ, అమ్యూజ్‌మెంట్ పార్క్, టూరిజం డెవలప్‌మెంట్ హబ్, ఎలక్ట్రానిక్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్మార్ట్ సిటీ మరియు ఇండస్ట్రియల్ కారిడార్‌ను అభివృద్ధి చేయనున్నారు.

ఫ్యూచర్ సిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఇప్పటికే విడుదల కాగా, నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రేడియల్ రోడ్లను డిజైన్ చేసి, ఉత్తమ కనెక్టివిటీని కల్పిస్తున్నారు. స్కిల్ యూనివర్సిటీకి భూమిపూజ కూడా పూర్తయ్యింది. మెగా ఇంజినీరింగ్ కంపెనీ 100 కోట్ల రూపాయల పెట్టుబడితో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టింది. మహీంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్రాను స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్‌గా నియమించారు. అనేక కంపెనీలతో భాగస్వామ్యాలు కూడా జరుగుతున్నాయి.

ORR నుండి ఫ్యూచర్ సిటీ మీదుగా RRR వరకు 330 అడుగుల వెడల్పులో గ్రీన్‌ఫీల్డ్ రోడ్ నిర్మాణం ప్రారంభమైంది. అలాగే, శంషాబాద్ నుండి ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు సేవకు అనుమతి ఇవ్వబడింది. ఫార్మా కంపెనీలతో లైఫ్ సైన్సెస్ హబ్‌లో ఒప్పందాలు (MOU) సంతకమయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వమూ ఈ 50,000 ఎకరాల భూమిని, 7 మండలాల 56 గ్రామాలను కలిపి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అథారిటీ (FCDA)గా ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని CRDA వంటి విధంగా ఇక్కడ కూడా 2,10,000 ఎకరాలు FCDA కార్పొరేషన్‌గా ప్రకటించబడ్డాయి.





తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ ను తన డ్రీమ్ ప్రాజెక్ట్ గా డెవలప్ చేయడానికి ప్రపంచ దేశాలలోని అన్ని కంపెనీలతో ఒప్పందాల కొరకు ప్రయత్నిస్తున్నారు.రాబోయే 10 సంవత్సరాలలో ఈ ప్రాజెక్ట్ 10 లక్షల ఉద్యోగాలను సృష్టించి, 25 లక్షల నివాసస్థలాలకు నిలయం కానుంది.ఈ అభివృద్ధి కోసం ప్రభుత్వం

రోడ్లు, నీటి వనరులు మరియు మౌలిక వసతుల నిర్మాణం మీద దృష్టి పెట్టాయి. భవిష్యత్తులో, హైదరాబాదు, సికింద్రాబాద్, సైబరాబాద్ లాంటి మరొక కొత్త నగరంగా ఈ ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందనుంది. ఫ్యూచర్ సిటీ ప్రపంచ స్థాయి నగరంగా, లివింగ్, వర్కింగ్ మరియు ఇన్నోవేషన్ కేంద్రంగా మారిపోతుంది.

భవిష్యత్తులో ఈ భారీ ప్రాజెక్ట్, ఈ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసి,ఇన్నోవేషన్‌కు , వ్యాపార , వాణిజ్య రంగంలో అభివృద్ధి చెంది ప్రజలకు

మెరుగైన జీవనశైలి, ఉద్యోగ , ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.




| Land use | Area in Acres | Percentage |
|---|---|---|
| AI City | 297 | 2% |
| Educational & University Zone | 454 | 3% |
| Electronics & General Industries | 4774 | 34% |
| Entertainment & Mixed Use | 470 | 3% |
| Furniture Park | 309 | 2% |
| Health City | 370 | 3% |
| Life Science Hub | 4207 | 30% |
| Residential & Mixed Use | 1317 | 9% |
| Residential Zone | 1013 | 7% |
| Sports Hub | 761 | 5% |
| **Total Area** | **13973** | **100%** |

SAMOOHA
PROJECTS

SANDIL APARTMENTS, H.NO. 4-50/P-11/55&56,
02ND FLOOR, JAYABHERI ENCLAVE,
BEHIND RADISSION HOTEL, GACHIBOWLI, HYDERABAD-500084
**040 42613261 WHATS UP: 9989354333**
INFO@SAMOOHAPROJECTS.COM

PLOTS | LANDS | INVESTMENTS |

# నాట్స్ సంబరాలు... సాహిత్య కార్యక్రమాలు

అమెరికాలోని టంపాలో జూలై 4,5,6 తేదీల్లో జరిగే 8 వ నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ఈసారి సరికొత్త సాహిత్య కార్యక్రమాలు ఉంటాయని ప్రముఖ సినీ గేయ రచయిత, ఆస్కార్ అవార్డ్ విజేత చంద్రబోస్ తెలిపారు. భాషే రమ్యం.. సేవే గమ్యం అనే నినాదంతో తెలుగు భాష కోసం నాట్స్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. అమెరికా తెలుగు సంబరాల్లో తనతో పాటు వచ్చే తెలుగు రచయితలతో కలిసి సరికొత్త సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో నాట్స్ సంబరాలకు విచ్చేసే అతిథుల ఆత్మీయ సమ్మేళనంలో చంద్రబోస్ మాట్లాడారు. సంబరాల్లో సాహిత్య పరిమళాలు వెదజల్లడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాట్స్‌తో తనకు ఎంతో కాలంగా అనుబంధం ఉందని.. గతంలో కూడా నాట్స్ సంబరాలకు వెళ్లానని ప్రముఖ సినీ సరస్వతీ పుత్ర రామజోగయ్య శాస్త్రి అన్నారు. సంబరాల సాహితీ కార్యక్రమాల్లో కచ్చితంగా పాలుపంచుకుంటానని తెలిపారు.. నాట్స్ సంబరాలకు తనను ఆహ్వానించడం సంతోషంగా ఉందని ప్రముఖ గేయ రచయిత త్రిపురనేని కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. సంబరాల్లో తెలుగు సాహిత్య సదస్సుల్లో పాల్గొనే అవకాశం రావడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ 8 వ అమెరికా తెలుగు సంబరాలకు అందరూ కుటుంబసమేతంగా రావాలని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి మందాడి పిలుపునిచ్చారు.

అమెరికా తెలుగు సంబరాలను దిగ్విజయంగా నిర్వహించేందుకు 300 మంది సంబరాల కార్యవర్గ కమిటీ సభ్యులు ఇప్పటినుంచే ముమ్మరంగా కృషి చేస్తున్నారు. సంబరాల్లో తెలుగు భాష ప్రేమికులను ఆకట్టుకునే విధంగా అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని నాట్స్ సంబరాల కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ మల్లాది తెలిపారు.






# హైదరాబాద్‌లో నాట్స్ మీటింగ్ విజయవంతం

అమెరికా లో ప్రతి రెండేళ్లకు ఒక్కసారి అంగరంగవైభవంగా జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు ఈ సారి నాట్స్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. జూలై 4,5,6 తేదీల్లో టంపా వేదికగా జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ఈ సారి ప్రముఖ సంగీత దర్శకులు థమన్‌తో పాటు దేవీశ్రీ కూడా రావడం సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా మారనుంది. ఒక్క రోజు థమన్, మరో రోజు దేవీశ్రీ తమ మ్యూజిక్ షోలతో తెలుగువారిని అలరించనున్నారు. అమెరికా తెలుగు సంబరాలకు విచ్చేసే అతిథులతో నాట్స్ హైదరాబాద్‌లో నిర్వహించిన సెలబ్రిటీ మీట్ అండ్ గ్రీట్‌లో థమన్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. దేవీశ్రీతో పాటు తాను కూడా అమెరికా తెలుగు సంబరాల్లో పాల్గొంటున్నానని థమన్ తెలిపారు. మేమిద్దరి బ్యాక్ టూ బ్యాక్ షోలతో తెలుగు వారికి అంతులేని ఆనందాలను పంచేందుకు సిద్ధంగా ఉన్నామని థమన్ అన్నారు. నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ఆన్ లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని నాట్స్ సంబరాల కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గుత్తికొండ అన్నారు. నెవర్ బీఫోర్.. ఎవర్ ఆఫ్టర్ అనే తరహాలో అమెరికా తెలుగు సంబరాలకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అమెరికాలో ఉండే తెలుగు వారు టంపాలో నిర్వహించే సంబరాల్లో పాలుపంచుకోవాలని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని కోరారు. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి జరిగే అమెరికా తెలుగు సంబరాలను నాట్స్ ప్రతిసారి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి అన్నారు. సంబరాల్లో తెలుగు ఆట, పాటలతో పాటు ఎన్నో ప్రత్యేక కార్యక్రమాలు తెలుగువారిని అలరిస్తాయని నాట్స్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి మందాడి తెలిపారు.అమెరికా సంబరాలకు వచ్చే తెలుగువారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా భారీ ఏర్పాట్లు చేస్తున్నామని నాట్స్ సంబరాల కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ మల్లాది పేర్కొన్నారు.

# నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో సినీ డైరెక్టర్లు

అమెరికాలో ప్రతి రెండేళ్లకు ఒక్కసారి అంగరంగ వైభవంగా జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాల కోసం తెలుగు సినీ పరిశ్రమ నుంచి ప్రముఖ దర్శకులు తరలివస్తున్నారు. ఫ్లోరిడాలో టంపా వేదికగా జూలై 4,5,6 తేదీల్లో జరిగే అమెరికా తెలుగు సంబరాల కోసం దర్శకేంద్రుడు కె. రాఘవేంద్రరావుతో పాటు పుష్పతో బాక్సాఫీసు రికార్డులు బద్దలు కొట్టిన సుకుమార్, వీరసింహారెడ్డితో అందరి చేత జై బాలయ్య అనిపించిన గోపిచంద్ మలినేని, గబ్బర్ సింగ్ డైరెక్టర్ హరీశ్ శంకర్, ప్రముఖ దర్శకుడు మెహర్ రమేశ్‌లు విచ్చేయనున్నారు. వీరిలో కొందరు నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో ప్రత్యేక కార్యక్రమాల కోసం తెర వెనుక కూడా తమ వంత సాయం చేస్తున్నారు. టంపాలో జరిగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో అమెరికాలో ఉండే తెలుగువారంతా రావాలని నాట్స్ సంబరాల కమిటీ కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ ఆహ్వానించారు. తెలుగు సినీ దర్శక దిగ్గజాలతో పాటు ఎందరో సినీ కళాకారులు, తెలుగు ప్రముఖులు సంబరాల్లో పాల్గొంటారని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని తెలిపారు.

ఈ 8 వ అమెరికా తెలుగు సంబరాలకు అందరూ కుటుంబసమేతంగా రావాలని నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి మందాడి పిలుపునిచ్చారు.




అమెరికా తెలుగు సంబరాలను దిగ్విజయంగా నిర్వహించేందుకు 300 మంది సంబరాల కార్యవర్గ కమిటీ సభ్యులు ఇప్పటినుంచే ముమ్మరంగా కృషి చేస్తున్నారు. సంబరాల్లో తెలుగు వారిని అలరించే విధంగా అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని నాట్స్ సంబరాల కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ మల్లాది తెలిపారు.

# పిట్స్‌బర్గ్ లో నాట్స్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు




అమెరికాలో తెలుగు వారిని కలిపే అనేక కార్యక్రమాలను చేపడుతున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా పిట్స్‌బర్గ్ లో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించింది. తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నాట్స్ పిట్స్‌బర్గ్ చాప్టర్ నిర్వహించిన ఉగాది వేడుకలకు స్థానిక తెలుగు వారి నుంచి మంచి స్పందన లభించింది. కూచిపూడి, భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో పాటు, జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీత గీతాలు, నాటక ప్రదర్శనలు, తదితర వినోద కార్యక్రమాలు అందరినీ అలరించాయి. సంస్కృతి డాన్స్ స్కూల్ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది.



ఉగాది వేడుకల్లో భాగంగానే తెలుగు శ్లోక, తెలుగు వచనం, గణితం, చిత్రలేఖనం, లెగో డిజైన్, చెస్ పోటీలు పిల్లల కోసం నిర్వహించగా, ప్రత్యేకంగా విజేతలకు బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన పిల్లలకు ప్రత్యేకంగా గుర్తింపు, పురస్కారాలను అందజేశారు. ఈ పోటీలు పిల్లలలో సృజనాత్మకతను, విజ్ఞానాన్ని, పోటీ భావనను పెంపొందించేందుకు ఒక గొప్ప వేదికగా నిలిచాయి ఈ వేడుకను విజయవంతంగా నిర్వహించడంలో నాట్స్ పిట్స్‌బర్గ్ చాప్టర్ కోఆర్డినేటర్ రవి కొండపి, నాట్స్ వెబ్ సెక్రటరీ రవికిరణ్ తుమ్మల కీలక పాత్ర పోషించారు. వారి నాయకత్వం, అంకితభావం వల్లే ఈ వేడుకలు దిగ్విజయంగా జరిగాయని స్థానిక తెలుగు వారి నుంచి ప్రశంసలు లభించాయి. ఈ వేడుకలకు వ్యాఖ్యాతలుగా శిల్పా శెట్టి, అర్చనా కొండపి, మోనికాలు వ్యవహారించారు. ఈ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించిన సంస్కృతి డ్యాన్స్ స్కూల్‌కి నాట్స్ ధన్యవాదాలు తెలిపింది. ఇక విందు భోజనాన్ని పిట్స్‌బర్గ్ తత్వా ఇండియన్ క్యూసిన్ అందించింది., సంప్రదాయ తెలుగు విందు భోజనంతో అందరి చేత ఆహా అనిపించారు.

ఉగాది వేడుకలకు సహకరించిన వారికి, వేడుకల కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి నాట్స్ పిట్స్ బర్గ్ టీం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. తెలుగు వారి కోసం ఉగాది వేడుకలను దిగ్విజయంగా నిర్వహించిన పిట్స్‌బర్గ్ టీంకి నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు.







# డల్లాస్‌లో నాట్స్ అడాప్ట్ ఎ పార్క్ కార్యక్రమం

అమెరికాలో సామాజిక బాధ్యత పెంచే కార్యక్రమాలను నాట్స్ తరచూ చేపడుతోంది. ఈ క్రమంలోనే నాట్స్ అడాప్ట్ ఎ పార్క్ కార్యక్రమాన్ని డల్లాస్‌లోని ఫ్రిస్కో నగరంలో చేపట్టింది. డల్లాస్ నాట్స్ విభాగం ఆధ్వర్యలో ప్రిస్కోలోని మోనార్క్ పార్క్‌లో 50 మందికి పైగా నాట్స్ సభ్యులు, తెలుగు విద్యార్ధులు పాల్గొని పార్క్‌ని శుభ్రం చేశారు. ప్రకృతిని కాపాడేందుకు, శుభ్రతను ప్రోత్సహించేందుకు అడాప్ట్ ఎ పార్క్ వంటి కార్యక్రమాలు ఎంతో మేలును కలిగిస్తాయని, పార్కులను శుభ్రంగా ఉంచడం వల్ల పర్యావరణ హితమైన జీవనశైలికి మార్గం సుగమం అవుతుందని నాట్స్ పూర్వ అధ్యక్షులు బాపు నూతి అన్నారు. విద్యార్ధుల్లో సామాజిక బాధ్యత పెంచేందుకు నాట్స్ చేపట్టిన ఈ సామాజిక సేవా కార్యక్రమం ద్వారా విద్యార్ధుల సేవను అమెరికా ప్రభుత్వం గుర్తిస్తుందని నాట్స్ బోర్డ్ డైరెక్టర్ రాజేంద్ర మాదాల తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత తమ విలువైన సమయాన్ని వినియోగించి పార్కును శుభ్రపరిచారు. చెత్తను తొలగించారు. చెట్లకు నీరు పట్టారు ప్రకృతి పరిరక్షణకు తోడ్పడ్డారు. విద్యార్ధులకు ఇది ఒక సామాజిక బాధ్యతగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించే గొప్ప అనుభవంగా మిగులుతుందని డల్లాస్ చాప్టర్ వ్కోఆర్డినేటర్లు స్వప్న కాట్రగడ్డ, శ్రావణ్ నిడిగంటి అన్నారు.

# మిస్సోరీలో నాట్స్ ఉచిత వైద్య శిబిరం

సెయింట్ లూయిస్: అమెరికాలో తెలుగువారి కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించే ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ తాజాగా మిస్సోరీలో బాల్‌విన్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించింది. వైద్యం ఖరీదుగా మారిన అమెరికాలో నాట్స్ ఇలా తెలుగువారికి సేవలు అందించడానికి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడాన్ని ఓ సంప్రదాయంలా కొనసాగిస్తోంది. ఈ క్రమంలోనే బాల్‌విన్‌లోని మహాత్మగాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని స్థానికంగా ఉండే తెలుగు వారు సద్వినియోగం చేసుకున్నారు. నాట్స్ సలహా బోర్డు సభ్యులు డాక్టర్ సుధీర్ అట్లూరి ఈ శిబిరానికి వచ్చిన రోగులను పరీక్షించి తగు మందులు, వైద్య సూచనలు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిర నిర్వహణలో నాట్స్ మాజీ అధ్యక్షులు, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాస్ మంచికలపూడి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ రమేశ్ బెల్లం,, నాట్స్ మిస్సోరీ చాప్టర్ కో ఆర్డినేటర్ సుదీప్ కొల్లిపర్ల, నాట్స్ మిస్సోరీ చాప్టర్ జాయింట్ కో ఆర్డినేటర్ అన్వేష్ చాపరాల ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహణలో కీలక పాత్ర పోషించారు.. తెలుగువారి కోసం ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన మిస్సోరీ చాప్టర్ నాయకులను నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి ప్రత్యేకంగా అభినందించారు.





## తానామహాసభలకు ముఖ్య అతిధిగారండి

# తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తానా నాయకుల ఆహ్వానం

డిట్రాయిట్‌లోని నోవైలో జూల్కై 3 నుంచి 5వ తేదీ వరకు జరగనున్న తానా 24వ మహాసభలను పురస్కరించుకుని తానా నాయకులు తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డిగారిని కలిసి ముఖ్యఅతిధిగా మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మహాసభలకు సంబంధించిన వివరాలను, విశేషాలను, కమ్యూనిటీకి తానాచేస్తున్న సేవా కార్యక్రమాలను తెలియజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తానాతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఈ మహాసభలకు వస్తానని తెలియజేశారు.

తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ గంగాధర్ నాదెళ్ళ, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, తానా మహాసభల డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శశి దొప్పాలపూడి, కన్నా దావులూరు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## తానా మహాసభలకు రండి ..

# ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించిన తానా నాయకులు



ఉత్తర అమెరికా తెలుగుసంఘం (తానా) ప్రతి రెండేళ్ళకోమారు నిర్వహించే మహాసభలు ఈసారి జూల్కై 3 నుంచి 5వ తేదీ వరకు డిట్రాయిట్ సబర్బ్ నోవైలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ లో జరగనున్నది. తానా 24వ ద్వై వార్షిక మహాసభలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని తానా కాన్ఫరెన్స్ నాయకులు కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై మంత్రి కొండపల్లి శ్రీనివాస్, తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు, ఎన్నారై టీడిపి నాయకులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శ్రీనివాస్ నాదెళ్ళ, గిరి వల్లభనేని, ఎన్నారై గుడివాడ ఎమ్మెల్యే వెనిగళ్ళతోపాటు ఇతరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో కేంద్ర మంత్రులు, ఎంపీలను కలసి తానా మహాసభలకు ఆహ్వానించిన తానా నాయకులు







ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నాయకులు నోవైలో జూలై 3 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించే 24వ మహాసభలను పురస్కరించుకుని ఢిల్లీలో పలువురు కేంద్రమంత్రులను, ఎంపిలను స్వయంగా కలిసి మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, రామ్మోహన్ నాయుడుతోపాటు ఎంపీలు కేశినేని చిన్ని, దగ్గుబాటి పురంధేశ్వరి, సిఎం. రమేశ్, లావు కృష్ణ దేవరాయ తదితరులను కలిశారు. మహాసభలకు రావాల్సిందిగా ఆహ్వానించారు. వారు కూడా తాము వస్తామని చెప్పినట్లు తానా నాయకులు పేర్కొన్నారు. తానా కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ళ గంగాధర్, మాజీ అధ్యక్షులు జయరామ్ కోమటి, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, పాతూరి నాగభూషణం, చందు గొర్రెపాటి, శశి దొప్పాలపూడి తదితరులు కేంద్రమంత్రులను, ఎంపిలను కలిసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా అమెరికాలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను వారు వివరించారు.

మరోవైపు కాన్ఫరెన్స్ కన్వీనర్ ఉదయ్‌కుమార్ చాపలమడుగు డెట్రాయిట్‌లో జరగనున్న తానా మహాసభలకు సంబంధించిన ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నారు. ఇందులో భాగంగా పలువురితో సమావేశమవుతున్నారు.




# నార్వే తెలుగు సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉగాది వేడుకలు

తెలుగు ప్రజలు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు నార్వేలో ఘనంగా జరుపుకొన్నారు. ఓస్లోలో నార్వే తెలుగు సంఘం ఆధ్వర్యంలో సాగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నార్వే తెలుగు సంఘం తొమ్మిదవ వార్షికోత్సవం నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిలుగా భారత రాయబారి ఆక్వినో విమల్ పాల్గొన్నారు. ఓస్లో నగర మేయర్ వీడియో ద్వారా సంక్షిప్త సందేశం పంపించారు. విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. నెదర్లాండ్స్ నుంచి విచ్చేసిన ప్రముఖ గాయకులు స్వాతి బెక్కెర, కార్తీక్ మద్దెల సంగీత విభావరి ఆకట్టుకుంది.

# బోఇసీ తెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది సంబరాలు

అమెరికాలో బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బే ఏరియా లోని తెలుగువారు నిర్వహించే అతి పెద్ద, అత్యంత ఆదరణ ఉన్న వేడుకలలో ఉగాది ఒకటి. కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ లో ఉన్న ఇండియా కమ్యూనిటీ సెంటర్ లో జరిగిన ఈ వేడుకలకు దాదాపు రెండు వేల మంది అతిథులు హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు మొదలైన ఈ వేడుకలు రాత్రి 11 గంటల వరకు కొనసాగాయి.

ఈ కార్యక్రమానికి ప్రజెంటర్ గా సంజీవ్ గుప్తా సీపీఏ వ్యవహరించారు. ఈ ఈవెంట్ కు నాగరాజ్ అన్నియ్య సహకారం అందించారు. గోల్డ్ స్పాన్సర్ గా శ్రీని గోలి రియల్ ఎస్టేట్స్, పీఎన్ జీ జ్యూవెలర్స్ వ్యవహరించారు. ఇన్ స్టా సర్వీస్, శిఖా కపూర్ (రియల్టర్) ఎంసీఎస్ మాస్టర్ క్లాస్, వచి సిల్క్స్, పాఠశాల (తెలుగు స్కూల్), మహాకాళేశ్వర్ ఆలయంలు మిగతా స్పాన్సర్లుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేసిన బాటా సలహా మండలి సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పల, ప్రసాద్ మంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, కళ్యాణ్ కట్టమూరి, హరినాథ్ చీకోటి బాటా టీమ్‌కు అభినందనలు తెలిపారు. వీనుల విందైన సంగీతం, ఆటలు, పాటలు, ఆటల పోటీలు, డ్యాన్స్ లు, ఆహ్లాదకరమైన పండగ వాతావరణంలో సాయంత్రం పూట ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన స్పాన్సర్లను వేదిక మీదకు పిలిచి బాటా కమిటీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. తానా కమిటీ సభ్యులు వెంకట్ కోగంటి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ఏడాది జులైలో డెట్రాయిట్ లో జరగనున్న తానా కాన్ఫరెన్స్ కు వారిని ఆహ్వానించారు.





# బాటా ఆధ్వర్యంలో అంగ రంగ వైభవం గా ఉగాది సంబరాలు

అమెరికాలో బే ఏరియా తెలుగు అసోసియేషన్ (బాటా) ఆధ్వర్యంలో ఉగాది సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బే ఏరియా లోని తెలుగువారు నిర్వహించే అతి పెద్ద, అత్యంత ఆదరణ ఉన్న వేడుకలలో ఉగాది ఒకటి. కాలిఫోర్నియాలోని మిల్పిటాస్ లో ఉన్న ఇండియా కమ్యూనిటీ సెంటర్ లో జరిగిన ఈ వేడుకలకు దాదాపు రెండు వేల మంది అతిథులు హాజరయ్యారు. ఉదయం 9 గంటలకు మొదలైన ఈ వేడుకలు రాత్రి 11 గంటల వరకు కొనసాగాయి.

ఈ కార్యక్రమానికి ప్రజెంటర్ గా సంజీవ్ గుప్తా సీపీఏ వ్యవహరించారు. ఈ ఈవెంట్ కు నాగరాజ్ అన్నియ్య సహకారం అందించారు. గోల్డ్ స్పాన్సర్ గా శ్రీని గోలి రియల్ ఎస్టేట్స్, పీఎన్ జీ జ్యూవెలర్స్ వ్యవహరించారు. ఇన్ స్టా సర్వీస్, శిఖా కపూర్ (రియల్టర్) ఎంసీఎస్ మాస్టర్ క్లాస్, వచి సిల్క్స్, పాఠశాల (తెలుగు స్కూల్), మహాకాళేశ్వర్ ఆలయంలు మిగతా స్పాన్సర్లుగా వ్యవహరించారు.

ఈ కార్యక్రమం విజయవంతం చేసిన బాటా సలహా మండలి సభ్యులు జయరాం కోమటి, విజయ ఆసూరి, వీరు వుప్పల, ప్రసాద్ మంగిన, కరుణ్ వెలిగేటి, రమేష్ కొండ, కళ్యాణ్ కట్టమూరి, హరినాథ్ చీకోటి బాటా టీమ్‌కు అభినందనలు తెలిపారు. వీనుల విందైన సంగీతం, ఆటలు, పాటలు, ఆటల పోటీలు, డ్యాన్స్ లు, ఆహ్లాదకరమైన పండగ వాతావరణంలో సాయంత్రం పూట ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన స్పాన్సర్లను వేదిక మీదకు పిలిచి బాటా కమిటీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపింది. తానా కమిటీ సభ్యులు వెంకట్ కోగంటి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ఏడాది జులైలో డెట్రాయిట్ లో జరగనున్న తానా కాన్ఫరెన్స్ కు వారిని ఆహ్వానించారు.

# తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు మరియు పంచాంగ శ్రవణం

తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (TCSS) ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఇక్కడి పోటోన్గ్ పాసిర్ లోని శ్రీ శివ దుర్గ ఆలయంలో మార్చి 30 న ఎంతో ఘనంగా జరిగాయి. శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరికి మంచి జరగాలని ఉగాది పర్వదినాన సొసైటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వేడుకల్లో బాగంగా శ్రీ పేరి కృష్ణ శర్మ గారు పంచాంగ శ్రవణం చేశారు. ఆ తరువాత ప్రత్యేకంగా వ్రాయించిన గంటల పంచాంగాన్ని సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ గంటల పంచాంగాన్ని ప్రముఖ పంచాంగ కర్తలు పండిత శ్రీ బుట్టే వీరభద్ర దైవజ్ఞ (శ్రీ శ్రీశైల దేవస్థాన ఆస్థాన సిద్ధాంతి) గారు సిద్ధం చేయడం జరిగింది. ఈ వేడుకల్లో 300పైగా ప్రవాస తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వాసులు పాల్గొన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తెలంగాణ కల్చరల్ సొసైటీ వారు చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తి దాయకం అని వేడుకల్లో పాల్గొన్న భక్తులు కొనియాడారు.

ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా ప్రాంతీయ కార్యదర్శులు సంతోష్ వర్మ మాదారపు, భాస్కర్ నడికట్ల, శశిధర్ ఎర్రమ రెడ్డి, ఉపాధ్యక్షులు నల్ల భాస్కర్, దుర్గ ప్రసాద్ , సంతోష్ కుమార్ జూలూరి మరియు ప్రశాంత్ బసిక, ఉపాధ్యక్షురాలు సునీత రెడ్డి మిర్యాల, ప్రధాన కార్యదర్శి బొందుగుల రాము మరియు కార్యవర్గ సభ్యులు పెరుకు శివ రామ్ ప్రసాద్ మొదలగు వారు ఉన్నారు.



ఉగాది వేడుకలు విజయవంతంగా జరుగుటకు మరియు ప్రసాదానికి సహాయం అందించిన దాతలకు, స్పాన్సర్స్ కు మరియు సంబరాల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి TCSS అధ్యక్షులు గడప రమేష్ బాబు, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, రవి కృష్ణ విజాపూర్ మరియు కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి మరియు చల్ల కృష్ణ మొదలగు వారు భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ వేడుకలలో పాల్గొన్న వై.ఎస్.వి.ఎస్.ఆర్.కృష్ణ (పాస్పోర్ట్ అటాచ్, ఇండియన్ హై కమిషన్, సింగపూర్) గారికి అధ్యక్షులు గడప రమేష్ బాబు మరియు కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ముఖ్యంగా ఈ వేడుకలు ఘనంగా జరగడానికి చేయూతనందించిన మై హోమ్ బిల్డర్స్, సంపంగి రియాలిటీ & ఇన్ఫ్రాస్ట్రక్చర్, ASBL కన్స్ట్రక్షన్ కంపెనీ, గారాంటో అకాడమీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్, వజ్రా రియల్ ఎస్టేట్ కన్స్ట్రక్షన్ అండ్ డెవలప్మెంట్ కంపెనీ, ఏపీజే అభిరామి, ఏపీజే జువెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఎవోల్వ్ మరియు సౌజన్య డెకార్స్ గార్లకు సొసైటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఒంటారియో తెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు




కెనడా లోని ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓటీఎఫ్) ఆధ్వర్యం లో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. టొరంటో లోని జేసీఆర్ ఆడిటోరియం అజాక్స్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వెయ్యి మందికి పైగా తెలుగు కమ్యూనిటీ బంధుమిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకలకు సమన్వయకర్తలు ప్రవీణ్ నీల, చంద్ర చల్లా ముఖ్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించగా, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ మహిళా సమన్వయకర్తలు- వరలక్ష్మి గంధం, ఝాన్సీ బదాపురి, గీత రెడ్డిచెర్ల, శ్రీదేవి నీల, శిరీష ఘట్టి, లావణ్య ఆలూరి, ఆకర్ష కస్తూరి జ్యోతి ప్రజ్వలనతో ఉగాది ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. అనంతరం కిషోర్ శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రీజినల్ కౌన్సిల్ ఫర్ విట్బీ - స్టీవ్ యమాడ, మలీహా షాహిద్ హాజరయ్యారు. ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ ప్రత్యేక సందేశంతో తెలుగు ప్రజలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అయిదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ. ఒంటారియో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో అద్భుత కార్యక్రమాలు చేస్తున్న ఆ సంస్థను కొనియాడారు.

భారతదేశ సంస్కృతి సంప్రదాయాలును భవిష్యత్ తరాలకు అందించాలనే ఆశయంతో ప్రవీణ్ నీల రచనా దర్శకత్వంలో, ప్రసాద్ ఘట్టి సాంకేతిక నైపుణ్యం తో పిల్లలందరూ ప్రదర్శించిన భక్త ప్రహ్లాదు పౌరాణిక దృశ్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రేక్షకుల మన్ననలు పొందింది.

ఈ వేడుకల సందర్భంగా స్థానిక వర్తకులను ప్రోత్సహిస్తూ ఏర్పాటు చేసిన విక్రేత కేంద్రాలు ప్రేక్షకులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఒంటారియో తెలుగు ఫౌండేషన్ సమన్వయకర్తలు శ్రీని ఇజ్జాడ, ప్రసాద్ ఘట్టి, చంద్ర చల్లా, దీప-నవీన్ సూదిరెడ్డి, మురళి రెడ్డిచెర్ల, వరలక్ష్మి గంధం, మంజూష చేబ్రోలు, భరత్ వేంకటాద్రి, ఝాన్సీ బదాపురి, మహీధర్ ఆలూరి, కళ్యాణ్ కస్తూరి, ప్రవీణ్ నీల మరియు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.




# సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఘనంగా ఉగాది వేడుకలు, శ్రీనివాస కల్యాణోత్సవం







సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లోక కళ్యాణార్థం, రాబోవు సంవత్సరమంతా అందరికీ మేలు జరగాలనే సంకల్పంతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి కళ్యాణోత్సవం జరిపించారు. సుప్రభాతసేవతోపాటు తోమాలసేవ, అభిషేకం, సహస్ర నామార్చన, విశేష పూజలతో పాటు మహాలక్ష్మి, విష్ణుదుర్గ అమ్మవార్లకు, ఆంజనేయ స్వామికి అభిషేకం మొదలగు విశేష కైంకర్యాలు నిర్వహించారు.

సింగపూర్‌లోని సెరంగూన్ రోడ్డులో ఉన్న శ్రీ శ్రీనివాస పెరుమాళ్ దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా, గోవింద నామస్మరణల మధ్య నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు. దేవాలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు మరుసటి రోజే ఉగాది రావటం విశేషం. కళ్యాణోత్సవం తరవాత శ్రీవారు ఆస్థానంలో ఉండగా నిర్వహించిన పంచాంగ పఠనాన్ని అందరూ ఆసక్తిగా ఆలకించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొన్న జంటలకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

ఈ సందర్భంగా తెలుగు సమాజం అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తెలుగు వారందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం అందరికీ మరింత మేలు జరగాలని ఆకాంక్షించారు. సింగపూర్ తెలుగు సమాజం స్వర్ణోత్సవాలు మే 11 న జరుగనున్నట్లు ప్రకటించి, అందరి సహాయ సహకారాలు కోరారు.



కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు తిరుమల తిరుపతి దేవస్థానం వారు పంపిన తిరుమల లడ్డూ ప్రసాదం, తిరుమల కళ్యాణ తలంబ్రాలు, ఇతర మంగళ ద్రవ్యాలతోపాటు కార్యక్రమానికి గుర్తుగా ఒక జ్ఞాపికను అందిస్తామని కార్యక్రమ నిర్వాహకులు అనిల్ పోలిశెట్టి తెలిపారు.


సింగపూర్‌లో అరుదుగా లభించే వేప పువ్వు స్థానిక తెలుగు వారికి ఉచితంగా అందించామన్నారు. సంప్రదాయబద్ధంగా తయారుచేసిన ఉగాది పచ్చడిని అందరికీ పంచామని, కార్యక్రమానికి హాజరైన వారికి అన్నప్రసాదాన్ని అందించామని, ఉదయం నుంచి సుమారు 5 వేల మంది భక్తులు హాజరయ్యారని చెప్పారు. స్థానికులు కూడా ఉగాది పచ్చడిని సేవించి దాని విశిష్ఠతను తెలుసుకోవడం గమనార్హం.

కార్యక్రమానికి అన్నివిధాల సహకరించిన పెరుమాళ్ దేవస్థాన కార్యవర్గానికి, అర్చకులకు, దాతలకు, కళ్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులు, భక్తులు, పంచాంగ పఠనం చేసిన పండితులు, సేవాదళ సభ్యులు, కార్యక్రమానికి హాజరై, ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించిన అందరికీ అనిల్ పోలిశెట్టి ధన్యవాదములు తెలియజేశారు.

# అఖండ 2కి భారీ ఏర్పాట్లు

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించిన గత నాలుగు సినిమాలు కూడా సెన్సేషనల్ హిట్స్ అయ్యిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రాల తర్వాత ఇపుడు వస్తున్న మరో అవైటెడ్ భారీ సినిమానే "అఖండ 2" తాండవం. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ సీక్వెల్ పై పాన్ ఇండియా లెవెల్ హైప్ నెలకొంది. ఇక దీనికి తగ్గట్టుగానే మేకర్స్ భారీ లెవెల్లో పార్ట్ 2 కి ఖర్చు కూడా చేస్తున్నారు. ఇలా శరవేగంగా షూటింగ్ కంప్లీట్ చేసుకుంటున్న ఈ చిత్రంపై లేటెస్ట్ బజ్ వినిపిస్తుంది. ప్రస్తుతం అయితే మేకర్స్ మ్యాడ్ ఇంటర్వెల్ బ్యాంగ్ ని కంప్లీట్ చేస్తున్నారట. లాస్ట్ సినిమాలో ఇంటర్వెల్ బ్యాంగ్ తర్వాత నుంచి సినిమా ఎలా లేచిందో అందరికీ తెలిసిందే. దానికి ఎన్నో రెట్లు పవర్ఫుల్ గా ఉండేలా అఖండ 2 లో ఇంటర్వెల్ బ్యాంగ్ ని బోయపాటి తన మార్క్ మాస్ సీన్స్ తో తెరకెక్కిస్తున్నారట. అలాగే ఈ సీన్ కూడా డివోషనల్ టచ్ లోనే ఉంటుంది అని తెలుస్తుంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా 14 రీల్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ సెప్టెంబర్ 25న సినిమా గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.





# మే 9న హరిహరవీరమల్లు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న హరిహరవీరమల్లు మే 9న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఎలాంటి అప్ డేట్ లేదు. పవన్ కళ్యాణ్ ఇంకా నాలుగు రోజులు డేట్లు ఇవ్వాల్సి ఉండగా ఇంతలో పీకే కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్లో అగ్ని ప్రమాదానికి గురవ్వడంతోడేట్లు ఇవ్వడం సాధ్యమవుతుందా? లేదా? అన్న దానిపై మళ్లీ నీలి నీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్స్ తో మేకర్స్ ముందుకొచ్చారు. ఈ సినిమాకు సంబంధించి రీ-రికార్డింగ్, డబ్బింగ్ , వీఎఫ్ ఎక్స్ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. చివరి దశ నిర్మాణం అన్ని విధాలుగా పూర్తవుతోంది. ప్రతి ఫ్రేమ్‌ను ఎంతో అందంగా చెక్కుతున్నారు. సినిమాలో విజువల్స్, పాటలు, ఎలివేషన్ సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాలను మించి ఉంటాయన్నారు. కథలో బలమైన ఎమోషన్, యాక్షన్ సన్నివేశాలు కొత్త అనుభూతిని పంచుతాయన్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ ప్రాణం పెట్టి పనిచేస్తున్నాడు. గత ఏడు నెలలుగా అవిశ్రాంతంగా పని చేస్తున్నారాయన. ఎడిటింగ్, వీఎఫ్ ఎక్స్ సహా అన్ని విభాగాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. అలాగే సినిమా పాన్ ఇండియాలో వరల్డ్ వైడ్ భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నట్లు మరోసారి కన్ఫమ్ చేసారు. ఈ చిత్రానికి తొలుత క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. ఆ తర్వాత ఏ.ఎం.జ్యోతికృష్ణ దర్శకుడిగా బాధ్యతలు స్వీకరించి సినిమాను పూర్తి చేశారు. నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్‌ఖేర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కీరవాణి, నిర్మాత: ఏ.దయాకర్ రావు.

# రామ్ చరణ్ ఇమేజ్‌ను పెంచేలా 'పెద్ది'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ పాన్ ఇండియా మూవీ పెద్ది. సుకుమార్ ప్రియ శిష్యుడు బుచ్చిబాబు సాన అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. సుకుమార్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మార్చి 27న రామ్ చరణ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ మూవీ టైటిల్‌ని అనౌన్స్ చేసిన ప్రొడ్యూసర్స్ రీసెంట్‌గా ఫస్ట్ షాట్ పేరుతో గ్లింప్స్‌ని విడుదల చేశారు. బారు గడ్డం, చెవులకు, ముక్కుకు పోగులతో చరణ్ ఊరమాస్ లుక్‌లో కనిపించిన తీరు ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించింది. ఉత్తరాంధ్ర యాసలో రామ్ చరణ్ చెప్పిన డైలాగ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక గ్లింప్స్ చివర్లో చరణ్ క్రికెట్ ఆడుతూ వైరైటీ స్టైల్లో సిక్స్ షాట్ కొట్టడం ప్రధాన హైలైట్‌గా నిలిచింది. చరణ్ ఫస్ట్ గ్లింప్స్‌తోనే చర్చకు తెరతీయడంతో గ్లింప్స్ రిలీజైన 24 గంటల్లోనే రికార్డు స్థాయిలో 36.5 మిలియన్‌ల వ్యూస్‌ని క్రాస్ చేసి సరికొత్త రికార్డుని సృష్టించింది. నిన్నటి వరకు బుచ్చిబాబుపై సందేహంగా ఉన్న మెగా అభిమానులు ఒక్కసారిగా గ్లింప్స్‌లో చరణ్‌ని చూసి ఇది పక్కా బ్లాక్ బస్టర్ అని ఫుల్ క్లారిటీకి వచ్చేశారు.

గ్లింప్స్ ఎండింగ్‌లో క్రికెట్ గేమ్‌ని చూపించడంతో ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతున్నారు. అయితే ఇందులో క్రికెట్ మాత్రమే ప్రధానం కాదని, ఇందులో మరో సర్‌ప్రైజ్ కూడా ఉందని తెలుస్తోంది. ఈ మూవీ క్రికెట్‌తో పాటు రెజ్లింగ్ నేపథ్యంలో ప్రధానంగా సాగుతుందని, ఇవి రెండు సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని తెలుస్తోంది. ఈ గేమ్‌లలో ఇంత వరకు చూడని మేనరిజమ్స్‌తో. విభిన్నమైన బాడీ లాంగ్వేజ్‌తో చరణ్ కనిపించి అదరహో అనిపించనున్నాడని ఇన్ సైడ్ టాక్.






# రియల్ ఎస్టేట్ రంగంలో సుమధుర గ్రూప్ సంచలనం...

హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో తనదైన ప్రాజెక్టులతో, నిర్మాణాలతో అందరినీ ఆకట్టుకున్న సుమధుర గ్రూపు ఇప్పుడు దేశంలోనే రియల్ ఎస్టేట్ రంగంలో తన సత్తాను చాటుకుంది. ఎన్నో ప్రాజెక్టులతో ఎంతోమందిని ఆకర్షిస్తోంది.

ప్రస్తుతం హైదరాబాద్‌లో సుమధుర సంస్థ విలాసవంతమైన గృహ ప్రాజెక్ట్ 'పలాయిస్ రాయల్'ను అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌తో రూ.2,500 కోట్ల ఆదాయం వస్తుందని కంపెనీ భావిస్తోంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు చేరువలో నిర్మిస్తున్న ఈ హైరైజ్ గృహ ప్రాజెక్ట్‌లో కొనుగోలుదార్లకు అద్భుత సదుపాయాలు, సరికొత్త ఫీచర్లతో కూడిన ఇళ్లు అందించనున్నట్లు కంపెనీ తెలిపింది. 7.35 ఎకరాల్లో, 52 అంతస్తులు కలిగిన 3 హైరైజ్ టవర్‌లను కంపెనీ నిర్మిస్తోంది. వీటిల్లో 2.6 మిలియన్ చదరపు అడుగుల నివాస ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారు. 4, 5 బెడ్‌రూమ్‌లు కలిగిన మొత్తం 523 ఫ్లాట్‌లు ఉంటాయి. ఈ ప్రాజెక్ట్‌లో 5 అంతస్తుల్లో బేస్‌మెంట్ పార్కింగ్ కల్పిస్తున్నారు. 2029 డిసెంబరుకు కొనుగోలుదార్లకు ఫ్లాట్లు అందిస్తామని సుమధుర గ్రూప్ తెలిపింది. హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్‌లో గణనీయ మార్పులు వచ్చాయని, ప్రస్తుతం కొనుగోలుదారులు హైరైజ్ లగ్జరీ, అల్ట్రా లగ్జరీ ఆస్తుల వైపు చూస్తున్నారని సుమధుర గ్రూప్ ఛైర్మన్, ఎండీ జి.మధుసూదన్ పేర్కొన్నారు.

ఈ సంస్థకు ఛైర్మన్‌గా ఉన్న మధుసూధన్ నల్గొండ జిల్లాలోని ఒక చిన్న గ్రామంలో నుంచి తన జీవితాన్ని ప్రారంభించి రియల్ ఎస్టేట్ రంగంలో ప్రవేశించి సుమధుర గ్రూప్ ఛైర్మన్‌గా పేరు ప్రఖ్యాతులు గాంచారు. తమ సంస్థ ద్వారా ఇప్పటివరకు 53 ప్రాజెక్ట్‌లను పూర్తి చేసి, ప్రస్తుతం 13 ప్రాజెక్ట్‌లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సుమధుర గ్రూప్, ప్రీమియం అఫోర్డబుల్ మరియు లగ్జరీ హౌసింగ్ విభాగాలలో తమదైన ముద్ర వేసింది. ఇటీవల ప్లాటెడ్ డెవలప్‌మెంట్‌లోకి కూడా ప్రవేశించిందని తెలియజేశారు. బెంగుళూరులోని సుమధుర క్యాపిటల్ టవర్స్ సమర్థవంతమైన ఫ్లోర్ ప్లేట్ డిజైన్ మరియు శక్తి వినియోగం కారణంగా లీడ్ గోల్డ్ సర్టిఫికేషన్‌ను పొందింది. స్థలఎంపిక అన్నింటికన్నా ముఖ్యమని అంటూ, తమ






Mr. G. Madhu Sudhan, CMD
Sumadhura Group

సిబ్బంది సహకారంతోనే తమ సంస్థ నేడు ఎన్నో ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేసిందని చెప్పారు. ఆస్పైర్ సిరీస్‌తో సరసమైన గృహాలలోకి ప్రవేశించాము, బెంగుళూరులోని వైట్‌ఫీల్డ్‌లో దాదాపు రూ. 45 లక్షల ధరలో ఇళ్లను అందించాము. అయితే, కోవిడ్ తర్వాత, భూమి మరియు ముడిసరుకుల ధరలు పెరగడం వల్ల ఆ ధరల పరిధిలో కొనసాగడం సాధ్యం కాలేదని ఇప్పుడు విలాసవంతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. మేము ఒక స్థలాన్ని గుర్తించినప్పుడు, అది రూ. 1 కోటి నుండి రూ. 2 కోట్ల పరిధిలో లేదా అంతకంటే ఎక్కువ ప్రాజెక్ట్‌లకు మద్దతు ఇస్తుందా అని మార్కెట్ సామర్థ్యాన్ని అంచనా వేస్తాము. మా పరిశోధనా బృందం నిరంతరం మార్కెట్ ట్రెండ్‌లు, స్థానిక పోటీ మరియు కస్టమర్ ప్రాధాన్యతలను ట్రాక్ చేస్తుంది. ఈ డేటా ఆధారంగా, అపార్ట్‌మెంట్ల పరిమాణం మరియు ఆకృతీకరణతో సహా ఉత్పత్తి మిక్స్‌ను మేము నిర్ణయిస్తాము. వ్యాపారంలో 30 సంవత్సరాలకు పైగా అనుభవంతో, మా ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకుంటాయి. హైదరాబాద్‌లో, మేము నగరంలోని ఎత్తైన నివాస టవర్లలో కొన్నింటిని నిర్మిస్తున్నాము - 49 మరియు 59 అంతస్తుల వరకు. మా ప్రాజెక్ట్‌లలోని ఫీచర్లు కూడా మరింత అధునాతనంగా మారాయి - నేడు, మా కమ్యూనిటీలలో వర్క్-ఫ్రమ్-హోమ్ స్టేషన్‌లు, పికిల్‌బాల్ కోర్ట్‌లు, క్లబ్‌హౌస్‌లలో గెస్ట్ రూమ్‌లు మరియు మారుతున్న జీవనశైలి అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉన్నాయి. సాంకేతికంగా, మేము బ్యాక్‌వర్డ్ ఇంటిగ్రేషన్‌ను స్వీకరించాము. రాడ్-కటింగ్ మరియు బెండింగ్ మెషీన్‌లు, టవర్ క్రేన్‌లు, బ్యాచింగ్ ప్లాంట్‌లు మరియు మరిన్నింటితో సహా మా స్వంత యంత్రాలతో మాకు అంతర్గత నిర్మాణ సామర్థ్యాలు ఉన్నాయి. ఇది నాణ్యత మరియు సమయపాలనను




మరింత సమర్థవంతంగా నియంత్రించడానికి మాకు అనుమతిస్తుంది. సుమధుర యొక్క లాజిస్టిక్స్ రంగంలోకి ప్రవేశం 100 ఎకరాల భూమిలో 2.5 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అందిస్తుంది. మేము ప్రాజెక్ట్ పనోరమాను ప్రారంభించాము - మా ప్లాటెడ్ డెవలప్‌మెంట్, ఇది ప్రీమియం మౌలిక సదుపాయాలతో కూడిన మొట్టమొదటి దక్షిణ భారతదేశ నేపథ్య లగ్జరీ విల్లా ల్యాండ్ కమ్యూనిటీ లివింగ్. ఈ ప్రాజెక్ట్‌లో 45,000-50,000 చదరపు అడుగుల క్లబ్‌హౌస్, అందంగా తీర్చిదిద్దిన ప్రాంతాలు మరియు విలాసవంతమైన జీవనశైలిని సృష్టించే అనేక సౌకర్యాలు ఉన్నాయి.

హైదరాబాద్‌లో ఎన్నో రెసిడెన్షియల్ ప్రాజెక్టులను సుమధుర చేపట్టింది. అందులో సుమధుర పలైస్ రాయల్. ఇది విలాసవంతమైన జీవనానికి నిలయంగా కనిపిస్తుంటుంది. హైదరాబాద్‌లోని పుప్పాలగూడ మధ్యలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. విలాసం మరియు అధునాతనతకు ప్రతిరూపంగా నిలుస్తుంది. 4,5 బెడ్ రూమ్‌ల విలాసవంతమైన అపార్ట్‌మెంట్‌ల శ్రేణిని అందించే ఈ నిర్మాణ సంపన్నమైన విలాసవంతమైన జీవనవిధానాన్ని తెలియజేస్తుంది. విశాలమైన విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ నివాసాలు అసమానమైన హస్తకళ, ఆధునిక సౌకర్యాలు మరియు జీవన అనుభవాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే ప్రశాంత వాతావరణాన్ని కలిగి ఉన్నాయి. ఇంకా, ప్రకృతి దృశ్యాలతో అలంకరించబడిన తోటలు పరిసరాల సౌందర్య ఆకర్షణను పెంచుతాయి, శంషాబాద్‌లో గార్డెన్స్ బై ది బ్రూక్ పేరుతో మరో నిర్మాణంను సుమధుర వాళ్ళు చేపట్టారు. ఇందులో 2,2.5,3 బెడ్ రూమ్‌ల నిర్మాణాలు కనిపిస్తాయి. నానక్ రామ్ గూడలో ది ఒలింపస్ ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది. అల్ట్రా లగ్జరీ అపార్టుమెంట్‌లను నిర్మిస్తున్నారు. 2,5,3, 3.5 బెడ్ రూమ్‌లను నిర్మిస్తున్నారు. కొండాపూర్‌లో సుమధుర హొరైజన్, నానక్ రామ్ గూడలో సుమధుర ఏక్రోపోలిస్ వంటివి కూడా సుమధుర చేపట్టింది.

మరిన్ని వివరాలకు: visit www.sumadhuragroup.com

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹2.4 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall
2 mins from — Balanagar Metro Station
20 mins from — Hitech City
50 mins from — Airport

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770


DIFFERENT ZONES FOR
DIFFERENT NEEDS
52000 sq. ft. of indoor amenities
& even more outdoors
ASBL
LANDMARK
The Great Upgrade
Sports Zone
For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.
Tranquil Zone
Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.
Kids Zone
Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features
Practical Luxury Zone
Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.
Scan this QR to enjoy the great upgrade!
₹2.4 Cr
ONWARDS
080 452 48944
asbl.in/landmark
TG RERA: P02200008770